## మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు మంత్రికి వినతి





# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 05 మార్చి, 2026 | పేజీలు :08


# మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజా పక్షం/వేములవాడ /బోయినపల్లి :** బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఒక రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి,వారి అనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరాతీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరిత గతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు.

**తహసీల్ కార్యాలయంలో పరిశీలన..**

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూభారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అందుబాటులో ఉండాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో అభివృద్ధి




**ప్రజాపక్షం/రాయికల్:** అందరి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ అన్నారు. బుధవారం పీఆర్టీయు టిఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కటుకం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, 7వ వార్డు కౌన్సిలర్ ఎలిగేటి లతిక అనిల్ ను బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లో ఉపాధ్యాయులు భాగస్వామ్యులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శులు గాజంగి రాజేశం, లక్కడి రాజ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల శాఖ అధ్యక్షులు అంటాడుపుల గంగారాజం,ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శి సిలివేరి రమేష్, ఊసకోల రాము,మాచర్ల మహేష్, బెజ్జంకి హరికృష్ణ, బూరుగు శ్రీకాంత్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఇంటర్ ఉత్తీర్ణత సాధించి అర్హత గల ప్రతి విద్యార్థి ఉన్నత విద్య కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దకల్వలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సమీప ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లిలో నాణ్యమైన విద్య అందించే అనుభవజ్ఞులైన అధ్యాపకులు,విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలు, నైపుణ్యాల ఆధారిత కోర్సులు వంటి సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల విద్యార్థి ఉన్నత విద్యలో కొనసాగాలని విద్యార్థులకు సూచించారు.జిల్లావ్యాప్తంగా డిగ్రీ కళాశాల ప్రవేశాల ప్రచార కార్యక్రమాలు కౌన్సిలింగ్ సమావేశాలు,ప్రచార పత్రాల పంపిణీ కొనసాగించాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. లక్ష్మి నర్సయ్య అధ్యాపకులు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ మారుతి, మురళి, డాక్టర్ షుకుర్, డాక్టర్ నారాయణ , తదితరులు పాల్గొన్నారు.



# మూర్మూర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/అంతర్గాం : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలోని శ్రీఅంజనేయ స్వామి దేవాలయం నుంచి గ్రామ శివారు వరకు చేపడ్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచి మగ్గిడి స్వరూప శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అంజనేయస్వామిని దర్శించుకునేందుకు దేవాలయం వరకు సరైన రహదారి లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడ్తున్నారని సర్పంచి తెలిపారు. ఈ మేరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సహకారంతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరింత అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి యాదండ్ల సుమన్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, పంచాయతీ కార్యదర్శి ఎస్.కమల, వార్డు సభ్యులు మగ్గిడి రమ్యరమేష్, బూరుగు రాజశేఖర్, వడుకాపురం తిరుపతి, జూల విజయ్, కారొబార్ విద్యార్, పితాంబర్‌లు పాల్గొన్నారు.



## వార్డు సభ్యులకు పంచాయితీ రాజ్ శిక్షణ ప్రారంభం

ప్రజాపక్షం /మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని రైతు వేదికలో ఇటీవల ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణా కార్యక్రమం బుదవారం ప్రారంభమైంది.ఎంపిడివో స్వాతి అధ్యక్షతన నిర్వహిస్తున్న జనరల్ ఓరియంటేషన్ శిక్షణ ఈ నెల 4 నుంచి 8 వ తేది వరకు కొనసాగుతుంది.మొదటి విడతలో గొర్రెగుండం, మద్దుట్ల, ముత్యంపేట, నూకపల్లి, ఓబుళాపూర్, పోతారం, రాజారం, రామన్నపేట, రాంపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో మల్యాల ఎంపివో,ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు , ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ బాలె జయశ్రీ–శేఖర్ దంపతులు బుధవారం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా నివేదిత వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆశీస్సులు స్వీకరించారు.అనంతరం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు వృద్ధులతో కలిసి హోలీ వేడుకలను ఆనందంగా నిర్వహించారు. రంగుల సందడి మధ్య విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా,వృద్ధులు సంతోషంగా పాల్గొన్నారు. ఈ వేడుకలతో ఆశ్రమం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.ఈ సందర్భంగా బాలె శేఖర్ మాట్లాడుతూ, “మా వివాహ వార్షికోత్సవాన్ని వృద్ధుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు . సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దల ఆశీస్సులు జీవితంలో మరింత స్ఫూర్తి నిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో నిఖిల్ కుమార్, స్వామి, గోపాల్ రెడ్డి, రమ్య, శ్రీలక్ష్మి, సమాజ సేవకులు ఎనుగందుల రమేష్, నివేదిత వృద్ధాశ్రమ పర్యవేక్షకుడు మహిపాల్ రెడ్డి ,పాల్గొన్నారు.

## విఓఎ గా నియమించాలని ఎంపిడిఓకు వినతి

ప్రజాపక్షం/మల్లాపూర్ : రేగుంట గ్రామ శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘం వివో ఏ గా ఇనుగుర్తి సరితను నియమించుటకు మహిళా సంఘ సభ్యులందరూ తీర్మానం చేసుకున్నామని తమ తీర్మానాన్ని ఆమోదించాలని రేగుంట మహిళా సంఘాల సభ్యులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బుధవారం కార్యాలయంలో ఎంపీడీవోని కలిసి మహిళా సంఘాల సభ్యురాలు చేసిన తీర్మానాన్ని, వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మహిళ సభ్యురాలు ఉన్నారు.

## డివైడర్ నిర్మాణం పూర్తయ్యేదెన్నడు?



ప్రజాపక్షం/చొప్పదండిః చొప్పదండి పట్టణంలోని ప్రధాన కూడలి తహసీల్దార్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు గల డబుల్ రోడ్‌లో నిర్మించిన డివైడర్ గత కొన్నేళ్లుగా అసంపూర్తిగానే వదిలేశారు. గత పాలకవర్గంలో 2021లో చేపట్టిన రోడ్డు వెడల్పులో భాగంగా నిర్మించిన డివైడర్‌ను ఇప్పటివరకు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు నిట్టూరుస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు అట్టి దారి గుండా ప్రయాణిస్తున్నా కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసంపూర్తిగా నిర్మించిన డివైడర్ మద్యలో ఎర్రమట్టితో నింపకుండా వదిలేశారు. పచ్చటి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాల్సిన చర్యలను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అంటున్నారు. తహసీల్దార్, ఎంపిడివో, పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయంకు నిత్యం వందలాది మంది ప్రజలు వస్తుంటారు. డివైడర్ నిర్మాణాన్ని గాలికి వదిలేయడంతో బోసిపోయినట్లు కనిపిస్తోంది. ఎంఆర్‌వో కార్యాలయం నుంచి మరో ప్రధాన రహదారి మూలమలుపు వరకు డివైడర్ నిర్మించకుండానే వదిలేశారు. ఇప్పటికైనా అధికారులు, నూతన పాలకవర్గం స్పందించి డివైడర్‌లో మట్టి పోసి చెట్లు , లైట్లు అమర్చి సుందరంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

## మంత్రి పొన్నం క్యాంపు కార్యాలయం వద్ద హోలీ సంబరాలు



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ః హోలీ పర్వదినాన్ని పురస్కరంచుకుని కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నగరంలోని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్ద హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ముందుకు పోతుందని, ప్రజాపాలన ప్రభుత్వంలో జీవితాలు రంగులమయం కావాలన్నారు. కార్పోరేటర్లు మల్లిఖార్జున రాజేందర్, పర్వతాల మల్లేశం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్య ప్రసన్నరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ఆకుల నరసయ్య, పడాల అజయ్ గౌడ్, వంగల విద్యాసాగర్, యాగండ్ల అనిల్ కుమార్, ఆనంద్, ఎండి సలీముద్దీన్, బొమ్మ ఈశ్వర్‌గౌడ్, గడ్డం శ్రీరాములు, మునిగంటి అనిల్‌తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు.

## వాకర్స్‌క్లబ్ ఆద్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం



ప్రజాపక్షం/చొప్పదండిః నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గానికి వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు తాటిపెల్లి అంజయ్య ఆద్వర్యంలో చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్యతో పాటు అన్ని వార్డుల కౌన్సిలర్‌లను ఘనంగా సన్మానించారు.వాకర్స్ క్రీడా మైదానంలో నడకదారుల ఇబ్బందులు పడుతున్న సమస్యలను చైర్మన్, వైస్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. క్రీడామైదానం అభివృద్ధిలో భాగంగా వాకింగ్ ట్రాక్‌కు రూ.3 లక్షలు మంజూరైన విషయం తెలిసిందే. ఇవే కాకుండా మైదానంలో సులభ్ కాంప్లెక్స్ కొరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకుపోయి ట్రాక్ కొరకు అదనంగా నిధులు మున్సిపాలిటీ నుంచి ఖర్చు పెట్టుటకు బాధ్యత తీసుకుంటామని చైర్మన్, వైస్‌చైర్మన్ పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ కమిటీ ప్రధాన కార్యాదర్శి దండె లింగన్న, కోశాధికారి దూస రాము, ఉపాధ్యక్షులు మహేశుని మల్లేశం, యెలిగేటి సురేష్, సంయుక్త కార్యదర్శి సిరిపురం తిరుపతి, మొలుమూరి రమేష్, కమిటీ సభ్యులు కాసం శ్రీనివాస్, యెన్నం లహరి, సిరిపురం ఆనందం, చీకట్ల కుమార్, తొడుపునూరి లక్ష్మయ్య, మంచికట్ల విఠల్, ఎలిగేటి నాగరాజు, బొద్దుల కిషన్, వాకర్స్ క్లబ్ సభ్యులు కోడూరి క్రిష్ణమూర్తి, పెద్ది లక్ష్మికాంతం, కోటగిరి అజయ్, గర్శకుర్తి భీమయ్య, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.5000 ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/చొప్పదండిః పట్టణంలోని గౌడ కులానికి చెందిన భూసారపు సత్తయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబాన్ని గౌడ యువజన సంఘం తరపున యువజన సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగె గంగరాజు గౌడ్, బత్తిని ప్రశాంత్ గౌడ్, బుర్ర హరీష్ గౌడ్, బొడిగె శ్రావణ్ గౌడ్, బొడిగె సాయికృష్ణ గౌడ్, బుర్ర రాజ్ కుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్‌స్టేట్ యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రాంకు చొప్పదండి యువకులు

ప్రజాపక్షం/చొప్పదండిః ఇంటర్ స్టేట్ యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు పట్టణానికి చెందిన చల్లా అనూష్, జాగిరి రాజేందర్ ఎంపికైనట్లు డివైవో రాంబాబు తెలిపారు. ఈ నెల 9 నుంచి 13 వరకు కోయంబత్తూరులో జరిగే కార్యక్రమంలో జిల్లా నుంచి వీరిద్దరు ఎంపికైనట్లు తెలిపారు. నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశం కల్పించినట్లు వారు పేర్కొన్నారు.

## సైబర్‌క్రైమ్‌పై ప్రజలకు అవగాహన

ప్రజాపక్షం/వీణవంకః వీణవంక మండల కేంద్రంలో బుధవారం ఎస్‌ఐ ఆవుల తిరుపతి ఆద్వర్యంలో ప్రజలకు సైబర్ క్రైమ్‌పై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రజలు సైబర్ క్రైమ్ వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికీ ఓటిపి చెప్పవద్దని సూచించారు. సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే పోలీసులకు 1930 ఫోన్ చేస సమాచారం ఇవ్వాలని కోరారు.

## పోచమ్మ మహోత్సవాలకు రండి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ఈనెల 7న జరిగే పోచమ్మ మహోత్సవాలకు రావాలని ఎల్లారెడ్డిపేట ప్రెస్‌క్లబ్‌కు ఆహ్వానపత్రికను గురువారం అందించారు.గొల్లపల్లిలో గ్రామదేవతకు బోనాలు తీయడం జరుగుందని కావున భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలన్నారు.కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట జర్నలిస్టులు ఉన్నారు.

## మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మాదిగలకు రాజ్యసభ సీటునివ్వాలని తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తు ఎంఎస్‌పి జిల్లా అద్యక్షులు కానపురం లక్ష్మణ్‌మాదిగ,గద్దరాశి భగవంతం అద్యక్షతన సమావేశం నిర్వహించి మాట్లాడారు.

## మహిళలకు ఉపాధిశిక్షణ

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామమహిళలకు స్వయం ఉపాధిపై శిక్షణ సేవాభారత్, రాజేశ్ ఫౌండేషన్ అద్వర్యంలో శిక్షణకల్పించారు. గురువారం మహిళలకు షాంపు, సర్ఫ్, ఫినాయిల్, జండూబాం లాంటి వాటిపై వాటిని ఎలా తయారుచేయాలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజేష్, కిషోర్, కొర్రిఅనిల్ ప్రతినిధులు ఉన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ కు డెంటల్ అసోసియేషన్ శుభాకాంక్షలు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిందం కళ చక్రపాణిని సిరిసిల్ల డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డా. పిన్న రాజు, డా. శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనన గణనలో కుల గణన చేపట్టాలి

ప్రజాపక్షం/జగిత్యాల : దేశంలో జాతీయ స్థాయిలో చేపట్టబోతున్న జననగణనలో కుల గణన చేపట్టి కులాల వారిగా నిర్దిష్ట జనాభా లెక్కలతో జనాభాను పరిగణలోకి తీసుకుంటూ రిజర్వేషన్ కల్పనతో పాటు కుల వృత్తులను ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో బుధవారం జీవన్ రెడ్డి విలేకరులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. భారత దేశ లెక్కలు తేల్చేందుకు కేంద్ర గణాంక సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుండి చేపట్టబోతున్న జనగణనతో పాటు కుల గణన కూడా చేపట్టబోతున్నట్లు గతంలో ప్రకటించిన విధంగానే కేంద్ర ప్రభుత్వం చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు దేశంలో జాతీయ స్థాయిలో ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 7.5 శాతం, ఓబీసీలు 27, ఈడబ్ల్యూఎస్ 10 శాతం అమలులో ఉండగా తెలంగాణలో ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 10 శాతం, ఓబీసీలు 25, ఈడబ్ల్యూఎస్ 10, బీసీ ముస్లిం 4 శాతం అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ పెంపు కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసినటప్పటికి న్యాయస్థానంలో 50 శాతం ఆంక్షలతో అమలుకు నోచుకోలేదన్నారు. దీంతో



బీసీలు ఆశించిన మేరకు ప్రయోజనాలు పొందలేకపోతున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, గాజుల రాజేందర్, కల్లెపల్లి దుర్గయ్య, జున్ను రాజేందర్, మహిపాల్, రాగుల ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థి మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన చెన్నోజు రమేష్ యొక్క రెండవ కొడుకు చెన్నోజు పవన్ తేజ(10) ఇంటి నుండి ఆదుకోవదానికి వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గ్రామస్థులు కలిసి ఊరు చుట్టు పక్కల వెతికినా కూడా ఆచూకీ లభించలేదు. సదరు విద్యార్థి ఇంటి నుండి వెళ్లేటప్పుడు పింక్ కలర్ టి షర్ట్ ధరించి, నీలం రంగు సైకిల్ పట్టుకుని వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి విషయమై కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి. గీత తెలిపారు.

## సొంత ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/రామగుండం: అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించి ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రామగుండం 27వ డివిజన్ కార్పొరేటర్ ఆయేషా వాజీద్‌ఖాన్ తెలిపారు. బుధవారం ముబారక్‌నగర్‌లో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రయత్నిస్తానని, ఇందుకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. 27వ డివిజన్‌ను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మునీర్‌అలీ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఐటిఐలో శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/రామగుండం : రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన(4.0)లో భాగంగా షార్ట్ టర్మ్ శిక్షణ కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఈసారపు సురేందర్, శిక్షణాధికారి విద్యాసాగర్‌రెడ్డిలు తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే పి.ఎం.కె.వి.వై. ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కంప్యూటర్ న్యూమెరికల్లి కంట్రోల్డ్(సి.ఎన్.సి.) ఆపరేటర్(టర్నింగ్), ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ టెక్నిషియన్, 3డి ప్రింటింగ్ ఆపరేటర్ కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 8వ తేదీన నిజ ధృవ పత్రాలతో రామగుండంలోని ఐ.టి.ఐ. కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పదో తరగతి మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, తాజా రెండు పాస్‌ఫోటోలతో 18 ఏళ్ల నిండిన వారు హాజరుకావాలన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి ఆయా కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నట్లు వారు తెలిపారు.

## కాచాపూర్ గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాపక్షం/శంకరపట్నం: సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని కేశవపట్నం ఎస్సై శేఖర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. సైబర్ జాగృతి దివస్‌లో భాగంగా మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో పోలీసు ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. వ్యాపారం, పెట్టుబడి, పార్ట్ టైం ఉద్యోగాలు, గుర్తింపు, అనధికార క్రెడిట్ కార్డు వినియోగం, రుణ మోసాలు, నకిలీ రుణ యాప్‌లు, ఆర్థిక ఉచ్చుల ప్రకటన, ఆన్‌లైన్‌లో డెలివరీ చేయని వస్తువులు, సేవలు, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు, డిజిటల్ ప్రపంచంలో స్వీయ రక్షణ వంటి విషయాలను గురించి ఎస్సై అవగాహన కల్పించారు. సెల్ టవర్, ప్రభుత్వ ప్రాజెక్ట్ మీ స్థలంలో సెల్ టవర్ ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ పథకాల పేరుతో ముందుగా ఫీజులు తీసుకుని మోసం చేస్తున్నారని, ఎలాంటి ముందస్తు చెల్లింపులు చేయవద్దని కోరారు.



బ్యాంకు, ఆన్‌లైన్ సర్వీసుల కస్టమర్ కేర్ అంటూ ఫోన్ చేసి ఓటిపిలు, పిన్ నంబర్లు తీసుకుని ఖాతాలు ఖాళీ చేస్తున్నారని, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బెదిరింపులు చేసే ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండి అనుమానాస్పద ఘటనలు గమనించి వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని, సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. వార్డు సభ్యులు, తదితరులున్నారు.

## అంతర్గాంలో శ్రీనూకాంబిక అమ్మవారి జాతర

ంపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని దేవాలయం వద్ద శ్రీనూకాంబిక అమ్మవారి జాతర ఉత్సవాలను ఈనెల 9 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జాతర ఉత్సవ కమిటి చైర్మన్ జమ్ముల రామారావు, ప్రధాన కార్యదర్శి మురుగేషన్ రాజేష్‌కుమార్‌లు తెలిపారు.



అంతర్గాంలో మూతపడిన వీవింగు, స్పిన్నింగు మిల్లుల కార్మికులైన బర్మా, శ్రీలంక కాందిశీకుల పునరావాసకాలనీలో జమ్మి చెట్టు కింద అమ్మవారు స్వయంభూగా వెలియడంతో గత కొన్ని దశబ్దాలుగా ఈ జాతరను కాందిశీక కుటుంబాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ మేరకు జాతరలో పాల్గొనే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. తమ కోర్కెలు తీర్చేందుకు అమ్మవారిగా వెలిసిన శ్రీనూకాంబికను దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నట్లు తెలిపారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఈనెల 9 నుంచి 18వ తేదీ వరకు అమ్మవారి నవరాత్రి నిత్య పూజా కార్యక్రమాలను వేద పండితులచే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 9న గ్రామ నడిబొడ్డున చలువ పందిరి ఏర్పాటు చేసి అమ్మవారి ఉత్సవ విగ్రహ స్థాపన, శ్రీలక్ష్మి గణపతి హోమం, కుంకుమ పూజలు, అన్నప్రసాద వితరణ, 11న మహిళ భక్తులచే సామూహిక గాజుల అభిషేకం, కుంకుమార్చన పూజలు, 13న పసుపు కొమ్ములతో ప్రత్యేక పూజలు, 17న అమ్మవారికి విశేష పుష్పాలతో శ్రీలలిత సహస్రనామ అర్చన, కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర చివరి రోజైన 18వ తేదీన ఉదయం అమ్మవారి ఆలయంలో శ్రీ గణపతి, విశేష, కుంకుమ పూజలు, చంఢీహోమం, ప్రత్యేక పూజలు వేద బ్రాహ్మణులైన కమ్ముల సత్యనారాయణశర్మ, ఫణీధర్‌శర్మలచే నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం చలువ పందిరి నుంచి శూలాలు, ఘటాలు ధరించిన అమ్మవారి ఉపవాస దీక్షాపరులు, బోనాలతో భక్తులు భారీ ఊరేగింపుతో తిరువీధి ఉత్సవం, రాత్రి దేవాలయం అవరణలో ఉపవాస భక్తులచే అగ్నిగుండం ప్రవేశ మొక్కులు సమర్పించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు రామారావు తెలిపారు. కుంకుమ, వాహన, ప్రత్యేక పూజలకు, నైవేద్యం, అల్పాహారం, అన్నప్రసాద కార్యక్రమాలు చేపట్టాలనుకునే భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులను సంప్రదించాలని వారు కోరారు.

## పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో 2026–28 రెండేళ్ల కాల పరిమితికి గాను నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అసోసియేషన్ అధ్యక్షులుగా మెతుకు తిరుపతి,ఉపాధ్యక్షులుగా నీలం నరేందర్,తాళ్ళ నరేందర్,ప్రధాన కార్యదర్శిగా సట్టు కనకయ్య,ఆర్థిక కార్యదర్శిగా కర్రె ప్రవీణ్,ప్రచార కార్యదర్శిగా అలుగు కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా వాలుక హనుమంతు,గౌరవ సలహాదారుగా చాట్ల ఆగయ్య,కార్యవర్గ సభ్యులుగా ఒల్లే శ్రీనివాస్ యాదవ్,రామగిరి స్వామి,వడ్డేపల్లి రాజేషం,కర్నె రాజు,నుకే నర్సింగంలు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మెతుకు తిరుపతి



మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ప్రకటించారు.ఈ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారి హనుమంత్ కు,సహకరించిన పెద్దలకు,కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు వెసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమ్మవారి జాతరకు దాతల సహకారం



ప్రజాపక్షం/అంతర్గాం: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో ఈనెల 9 నుంచి 18వ తేదీ నుంచి జరగనున్న శ్రీనూకాంబిక అమ్మవారి జాతరకు అవసరమైన సామగ్రిని స్థానిక నాయకులు బొంతు రఘు, నక్క జితేందర్, బానాల స్వామిలు బుధవారం అందజేసినట్లు జాతర కమిటి చైర్మన్ జమ్ముల రామారావు, ప్రధాన కార్యదర్శి మురుగేషన్ రాజేష్‌కుమార్‌లు తెలిపారు. జాతరలో భాగంగా దేవాలయం వద్ద అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం కోసం అవసరమైన కర్ర చెక్కలను వారు అందజేశారని తెలిపారు. అదేవిధంగా జాతర ప్రచారంలో భాగంగా కరపత్రాల ప్రచురణకు దివంగత పెంటకోట లక్ష్మి లింగరాజు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులైన పెంటకోట ఈశ్వర్‌రావు(శివ), పెంటకోట ఆనంద్, చిదంబరం భవానీలు దాతలుగా సాయం అందజేసినట్లు తెలిపారు. జాతర ఉత్సవాల దాతలకు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నట్లు రామారావు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల దర్యాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసిన చందా మొగిలి గత కొద్దిరోజుల క్రితం మృతిచెందగా బాధితుడి కుటుంబానికి ఎంపీడీవో సురేష్, సర్పంచ్ రాజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య తో కలిసి ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట కారోబార్ సత్తయ్య, మధుకర్ తోపాటు ఎంపీడీవో సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్తు లైన్‌మెన్లు నిత్య శ్రామికులు



ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో విద్యుత్తు లైన్‌మెన్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఎన్‌పిడిసిఎల్ ఏడీఈ ఎర్రోజు రమేష్ మాట్లాడుతూ, విద్యుత్తు లైన్‌మెన్లు నిత్య శ్రామికులని, అందరికి వెలుగులు ఇచ్చేందుకు కష్టపడి పనిచేస్తారన్నారు. అనంతరం మండలంలోని లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, ఆర్టిజన్లు, స్పాట్ బిల్లర్లను ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తామని సిబ్బందిచే అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఈ. ప్రసాద్, రాజ్‌కుమార్, మండల విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

ప్రజాపక్షం/సారంగాపూర్: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ సలీం మాట్లాడుతూ వార్డు సభ్యులు అందరూ కూడా ఈ శిక్షణ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని, తద్వారా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఒక సుపరిపాలన అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాలేదు మొక్కజొన్న డబ్బులు జమ కాలేదు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో రైతులు మొక్కజొన్న పంట అమ్ముకొని నెలలు గడిచిన డబ్బులు రాక వేచి చూచే పరిస్థితి తలెత్తిందని మాజీ ఎంపీటీసీ 1మొరపు గంగారాజం అన్నారు.ఈ మేరకు బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని, మొక్కజొన్న రైతులకు నెలలు గడుస్తున్న డబ్బులు జమ కాలేదని, రైతు భరోసా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే చొరవ చూపి పై డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు.

## గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజా పక్షం/పెగడపల్లి : మండలంలోని మద్దులపల్లి, వెంగలాయిపేట గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో సర్పంచులు వెల్మ బలరాం రెడ్డి, మోకినపెల్లి గోపాల్ గర్భిణులకు, బాలింతలకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన పౌష్టికాహారాన్ని బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, విద్యార్థులు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసే గుడ్లు, పాలు, బియ్యం, పప్పులు వంటి పౌష్టికాహారం తీసుకొని రక్తహీనతను అధిగమించాలని ఈ సందర్భంగా అన్నారు. పౌష్టికాహారం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు పెంటల తిరుపతి, కుంచే రాజేందర్, అంగన్వాడీ టీచర్లు దొంతుల శోభ, వసంత, పంచాయతీ కార్యదర్శి కిరణ్ బాబు, బాలింతలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.13 రోజుల పాటు ని ర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో 6వ రోజైన బుధవారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు,ఈఓ సంకటాల శ్రీనివా స్, సిబ్బంది భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చే సి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. భక్తుల దాహాన్ని దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం కరీంనగర్ డైరీ సౌజన్య ంతో చల్లటి మజ్జిక ప్యాకెట్లను ఆలయ కమిటీ సభ్యులు,

బ్బంది పంపిణీ జరిపారు.

**త్యాగరాజ స్వామి ఉత్సవాలు ప్రారంభం :** స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం దేవస్థానం ఆవరణలోని శేషప్ప కళావేదికపై త్యాగరాజ స్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. డా.సంగనబట్ల నర్సయ్య, కొరెడే నరహరి లు పంచరత్న కీర్తనలను ఆలపించి భక్తులను మంత్రముగ్ధులను చేశారు.

## రైతు భరోసా విడుదల చేయాలి



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ భారతీయ జనతా మండల శాఖ అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గత రెండు సీజన్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు వేయనందుకు ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకొని రైతు బంధు వెంటనే రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా మొత్తాన్ని చెల్లించాలని ముస్తాబాద్ మండలానికి మల్లన్న సాగర్ 12 ప్యాకేజ్ కెనాల్ ద్వారా నీటిని అందిస్తూ పెండింగ్ లో ఉన్న కెనాల్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని వచ్చే మండుటెండల్లో రైతులకు ఆ కెనాల్ ద్వారా సాగు నీరు అందించాలని, ముస్తాబాద్ లింగని కుంట ద్వారా తాగు మరియు సాగు నీటిని అందించాలని స్థానిక ముస్తాబాద్ తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ నెంబర్ మెరుగు అంజాగౌడ్, మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,ఆవునూర్ సర్పంచ్ నక్క దాసరి రవిందర్ ,ఉపసర్పంచ్ దగ్గు భవితనవీన్,శక్తి కేంద్ర ఇంచార్జులు మెంగని మహేందర్,వరి వెంకటేష్, కటకం మహేష్,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కాసోడి రమేష్,చిట్టినేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,చిగురు వెంకన్న,రవి,సర్దాని, పొన్నాల సత్యం రెడ్డి,నందం,కనకయ్య, సోషల్ మీడియా కో కన్వీనర్ దాన్యవ్ కుమార్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉగ్ర నృసింహుడి తెప్పోత్సవం



**ప్రజాపక్షం/ధర్మపురి :** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామివారల వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో నిర్వహించిన శ్రీ ఉగ్ర (క్రొత్త) నరసింహ స్వామి తెప్పోత్సవం, డోలోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. దేవస్థాన పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్త మండలి సభ్యులు, ఈవో సంకటాల శ్రీనివాస్ పర్యవేక్షణలో దేవస్థాన యాజ్ఞికులు కందాలై పురుషోత్తమచార్య, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ తదితరులు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మద్యాహ్నం 4 గంటలకు శ్రీ ఉగ్ర నరసింహస్వామి వారి ఉత్సవ మూర్తులను దేవాలయం నుండి వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య భక్త జనం వెంటరాగా బ్రహ్మ పుష్కరిణి వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేకంగా నిర్మించిన హంసవాహన బల్లకట్టుపై స్వామివార్లను ఆశీనులు చేసి కోనేటి నీటిపై ఐదు ప్రదక్షిణలు నిర్వహించారు. నాగలక్ష్మి రాజేష్, వైస్ చైర్మన్ ఐ.రామయ్య, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్,సతీష్ సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సీతారాముల కల్యాణంకు పసుపు దంచుట, గోటి తలంబ్రాలు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** శ్రీవారి దివ్య సన్నిధి ప్రశాంతి నిలయంలో శ్రీరామనవమి వేడుకలలో శ్రీ సీతా రాముల కళ్యాణం ఉత్సవానికి కావలసిన పసుపుని దంచటం, గోటి తలంబ్రాలు చేయటం కార్యక్రమంను స్వామి దయతో బుధవారం ఉదయం మన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి,జగిత్యాల యందు నిర్వహించడం జరిగింది. కావున ఇట్టి రెండు పుణ్య సేవా క్రతువులలో గౌరవ అతిథిలుగా నూతనంగా ఎన్నికైన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ లతో పాటు మన సంస్థ కార్యక్రమాలకు సహకారాన్ని అందిస్తున్న అరుణ లక్ష్మ ణ్, శ్రీలత శ్రీనివాస్, బొలుసాని శ్రీనివాస్ పద్మ, లావణ్య మహేష్, ప్రశాంత్ రావు,గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, రాజకుమార్ కౌన్సిలర్లులు పాల్గొన్నారు.. మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్ల చేతుల మీదుగా నెలకు కావలసిన నిత్యావసర సరుకులతో కూడిన అమృత కలశాలను నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి మాట్లాడుతూ సత్యసాయి సంస్థ నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద సేవ ఇతర సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని తాము కూడా వీలైనప్పుడల్లా ఈ సేవలలో పాలు పంచుకుంటామని మా వల్ల అయిన సహకారం సంస్థకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. వారికి సంస్థ తరపున శాలువా మెమెంటోతో సత్కరించి స్వామివారి ఆశీర్వాదములు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, లక్ష్మి నారాయణ, ఎర్ర సత్తయ్య, వంగల లక్ష్మీ నారాయణ, ఆనంద్, ప్రభు,కోటగిరి మాధవ్,వూటూరి శివకుమార్ల్, లక్ష్మ ణ్ట్ శ్రీలత, చిటుమల్ల జయశ్రీ, మహిళా సభ్యులు,సీనియర్ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాదితులను కాపాడితే పారితోషకం

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రహ్ వీర్ పథకం ర్వారా రూ. 25 వేల పారితోషకం, ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర పభుత్వం నూతనంగా తీసుకవచ్చిన రహ్ వీర్ పథకం, రోడ్డు ప్రమాద బాధితులకు కలిగే ప్రయోజనాలపై ఎస్పీ అశోక్ కుమార్ పూర్తి వివరాలు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలు కాపాడే భాధ్యత గల పౌరులకు ఈ పథకం వర్తింస్తుందన్నారు. ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందిస్తే అనేక ప్రాణాలు రక్షించవచ్చునన్నారు. ఈ భయాలను తొలగించేందుకే కేంద్ర ప్రభుత్వం రహ్ వీర్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని తక్షణమే సమీప ఆసుపత్రికి తరలించి ప్రణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25 వేల నగదు బహుమతిని అందిస్తుందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి పౌరుడు భాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథక కరపత్రాన్ని బుధవారం రోజున ప్రచార రథాన్ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెడ్ కో అధికారి డి మనోహర్, ఆర్డీవో మధుసూదన్, జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ నరేష్,డిపిఓ మదన్ మోహన్, డివైఎస్ఓ రవికుమార్, రెడ్ కో అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** వచ్చే ఏడాది జరిగే పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపడతామని మెట్పల్లి డి.ఎస్.పి రాములు అన్నారు.ఈ సందర్భంగా బుధవారం వివి రావు పేట, వాల్గొండా, పాతధామరాజుపల్లి, కొత్త దామరాజు పల్లి, ఓబులాపూర్ మొగిలిపేట గ్రామాలలోని గోదావరి పుష్కర ఘాట్లను స్థానిక సర్పంచులు రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. వీరి వెంట తాసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై అనిల్, తోట మాధురి రాజారెడ్డి గోల్కొండ కళా రమేష్, మీ దగ్గర గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,రెవెన్యూ సిబ్బంది,ఉన్నారు.

## మెట్‌పల్లి కాంగ్రెస్ కౌన్సిలర్‌కు, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం

**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** మెట్పల్లి మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన 20వ వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ ను జగిత్యాల జిల్లా ఐజేయు యూనియన్ ఉపాధ్యక్షుడు వార్త విలేఖరి లోక రమణారెడ్డి లను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో బుధవారం గ్రామ వి డి సి చైర్మన్ జానశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రవీణ్, రమణారెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో గ్రామ ఉపసర్పంచ్ రాపల్లి మహేష్ జాన శంకర్ లు కలిసి ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో పాలన పారదర్శకంగా ప్రజలకు సేవ చేసే విధంగా ఉండేలా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు సభ్యుడు బైండ్ల విశాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీధర్, తేలు రమేష్ ఉన్నారు.

## డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు చాలా ఉపయోగకరం

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు చాలా ఉపయోగకరమని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లోని విద్యార్థులకు రోటరీ క్లబ్, ఎస్‌బీఐ సంయుక్తంగా సానిటరీ ప్యాడ్ కిట్స్ అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. అడిషనల్ కలెక్టర్ హాజరై మాట్లాడుతూ విద్యకు అసౌకర్యం కలగకుండా ప్రతి విద్యార్థిని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. అనంతరం రూ. 6 లక్షల విలువగల సానిటరీ ప్యాడ్స్‌ను 800 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి, ఎంఈవో చంద్రకళ, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చారి, రాజు, క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, టీవీ సూర్యం, వైద్యురాలు స్వరూప తదితరులు ఉన్నారు.

## శతాధిక వృద్ధుడు ఇక లేరు

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ల్యాడే లింగన్న (110)సంవత్సరాల శతాధిక వృద్ధుడు ఇక లేరు. శతాయుష్షుతో అందరి ప్రేమాభిమానాలను పొందిన ఆయన, వృద్ధాప్యంతో బుధవారం తన ఇంటిలో ప్రశాంతంగా కన్నుమూశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఆయన చివరి క్షణాల వరకూ మానసికంగా చురుకుగా ఉండేవారని అన్నారు. చనిపోయెునాటివరకు తన పనులు తానే చేసుకునేవారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన అంత్యక్రియలు కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించనున్నట్లు మనుమలు మెట్పల్లి బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, కంతి రమేష్ తెలిపారు. పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ల్యాడే లింగన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

## అంజన్న ఆలయ ఇఒగా ఎల్. రమాదేవి

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ ఈవో గా వేములవాడ రాజన్న ఆలయ ఈ వో కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు అంజన్న ఆలయ ఈవో గా ఎల్ రమాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఆమెకు ఆలయ డిప్యూటీ ఏఈ హరిహరనాథ్ సూపరిండెంట్ సునీల్ ,ఆలయ అర్చకులు, సిబ్బంది పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

## బోధన తీరుపై ఎంఇఓ సంతృప్తి



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కడంబ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బోధన తీరు సంతృప్తికరంగా ఉందని కాగజ్ నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని కడంబ పాఠశాలను జెడ్ పిహెచ్ఎస్ అరెగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్ష చంద్ర శేఖర్ తో కలిసి బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎఫ్ఎల్ఎన్ పరిశీలనలో భాగంగా మూడవ తరగతి గణిత పాఠాన్ని, లిప్ పరీక్షల్లో భాగంగా ఆరవ తరగతి తెలుగు పాఠ్యాంశ బోధనను ఎంఈఓ పర్యవేక్షించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బి లక్ష్మణ్, అరుణ్ కుమార్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం నిర్వహణ అభినందనీయం

### 58వ డివిజన్ కార్పొరేటర్ అనిత



**ప్రజాపక్షం/ మంచిర్యాల :** మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 58వ డివిజన్ గోసేవ మండల్ అంగన్వాడీ కేంద్రం నిర్వహణ అభినందనీయమని కార్పొరేటర్ బొట్ల అనిత అన్నారు. బుధవారం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం నిర్వహణ సంతృప్తికరంగా ఉందని తెలిపారు. గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ గా ఎన్నికైన బొట్ల అనితను నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆయా మల్లీశ్వరి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు

## చేపల వలకు చిక్కిన మొసలి

**ప్రజాపక్షం / హాజీపూర్ :** హాజీపూర్ మండలంలోని ధర్మారం చెరువులో చేపల వేట కోసం వేసిన జాలర్ల వలకు మొసలి చిక్కింది. బుధవారం ధర్మారం గ్రామానికి చెందిన మత్స్యకారులు చెరువులో చేపలు పట్టేందుకు వలలు వేయగా అందులో మొసలి చిక్కడాన్ని గమనించారు. వెంటనే వారు అటవీ, పశువైద్య శాఖ అధికారులకు సమాచారం అందించారు. లక్సెట్టిపేట అటవీ క్షేత్ర అధికారి సునీత, మండల పశువైద్యాధికారి శాంతిరేఖ సంఘటనా స్థలానికి చేరుకుని మొసలిని పరీక్షించారు.

# సేంద్రియ సాగుతోనే భూసారం

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా భూమి సారం పెరిగి రైతులకు మేలైన దిగుబడులు లభిస్తాయని ఎడిఎ మనోహర్ తెలిపారు. బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వ్యవసాయ కార్యాలయంలో రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాగజ్ నగర్ పరిధిలోని కోసినీ గ్రామాన్ని సేంద్రియ సాగుకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఆ గ్రామానికి చెందిన 125 మంది రైతులకు సేంద్రియ ఎరువులు, జీవామృతం, వర్మీ కంపోస్టు, ఘనమృతం తయారీ విధానాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగించడం ద్వారా భూమిని కాపాడుకోవచ్చని సూచించారు. ప్రతి రైతు తమ పొలాల్లో మట్టి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న నానో ఎరువులు, సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆర్గానిక్ పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన సహాయ



సహకారాలు అందిస్తున్నాయని ఎఒ రామకృష్ణ వివరించారు. సాగులో ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. కోసినీ గ్రామంలో ఇప్పటికే సేంద్రియ సాగు చేస్తున్న రైతుల అనుభవాలను ఈ సమావేశంలో ఇతర రైతులకు వివరించారు. భూమి ఆరోగ్యంగా ఉండి పోషక విలువలు పెరగాలంటే సేంద్రియ విధానమే శ్రేయస్కరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు శ్రీనివాస్, దుర్గాభవాని, సృజన, సిఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

# చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టమా ?

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** ప్రజల తీర్పును తుంగలో తొక్కుతూ అధికార అహంకారంతో చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టంలా వ్యవహరిస్తోందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ విమర్శించారు. ఆదిలాబాద్ జైలు నుండి 14 రోజుల రిమాండ్ అనంతరం బెయిల్పై విడుదలైన సందర్భంగా బుధవారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ప్రజాస్వామ్యాన్ని బహిరంగంగా హననం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పోలీస్ అధికారులు, జిల్లా యంత్రాంగం మంత్రి వివేక్ స్థాపించిన విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. చెన్నూరు ఎంఎల్ఎ, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజకీయ కుట్రలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. 22 వార్డులున్న క్యాతనపల్లి మున్సిపాలిటీలో సిపిఐ, బిఆర్ఎస్ కూటమి 14 స్థానాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీ పొందినప్పటికీ ప్రజల తీర్పును అంగీకరించకుండా



కాంగ్రెస్ రాజకీయ ఎత్తుగడలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేయడం, లొంగకపోతే బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని తెలిపారు. మున్సిపల్ పీఠాన్ని అక్రమ మార్గాల్లో దక్కించుకోవాలనే ఉద్దేశంతోనే సిపిఐ, బిఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని విమర్శించారు. అధికారం శాశ్వతం కాదని, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# మహిళా దినోత్సవ వేడుకలకు సిద్ధం

### డిజిఎం పర్సనల్ అశోక్

**ప్రజాపక్షం / మందమర్రి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి ఏరియాలో మహిళల కోసం వైవిధ్యభరితమైన క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్ అశోక్ తెలిపారు. ఈ మేరకు స్థానిక సిఇఆర్ క్లబ్ లో మార్చి 6న ఉదయం 10 గంటలకు మహిళలకు త్రో బాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్ వంటి క్రీడా పోటీలు ఉంటాయని వెల్లడించారు. సాంస్కృతిక విభాగంలో ఆరుగురికి మించకుండా గ్రూప్ డాన్స్, ఐదుగురికి మించకుండా స్కిట్ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వివరించారు. క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. గ్రూప్ డాన్స్, స్కిట్ పోటీల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ఉంటాయని తెలిపారు. విజేతలకు మార్చి 8న ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రధాన వేడుకల సందర్భంగా ఇల్లందు క్లబ్ లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామని వెల్లడించారు. మందమర్రి ఏరియా ఉద్యోగుల కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల మహిళలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదో తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

**ప్రజాపక్షం / తిర్యాణి :** విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలక మలుపు అని తిర్యాని మండల విద్యాధికారి అంజయ్య పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను భయం లేకుండా ఎదుర్కోవాలని సూచించారు. క్రమశిక్షణతో పాఠాలను పునశ్చరణ చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షల సమయంలో సమయ నిర్వహణ పాటించాలని, ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. సులభమైన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయడం వంటి మెలకువలను నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకుని కృషి చేస్తే విజయం సులభంగా అందుకోవచ్చని చెప్పారు. అనంతరం ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు పరీక్షల విధానం, మార్కుల పంపిణీ, సమాధాన పత్రం రాయడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రకృతి సంపదను కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/ జన్నారం :** ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుష్మారావు పేర్కొన్నారు. బుధవారం తపాలపూర్ ప్రాంత విద్యార్థులు పక్షుల పరిశీలనలో భాగంగా సమీప అటవీ ప్రాంతాన్ని సందర్శించిన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుష్మారావు మాట్లాడుతూ అటవీ వనరులు, పక్షులు, వన్యప్రాణుల ప్రాధాన్యతను, అడవిలోని వివిధ రకాల పక్షుల జీవన విధానం, పర్యావరణంలో వాటి పాత్రను విద్యార్థులు క్షేత్రస్థాయిలో వివరించారు. ప్రకృతి పరిరక్షణ పట్ల విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి, అటవీ శాఖ అధికారులు నదీమ, శంకర్, ఉపాధ్యాయులు చంద్రిక, తుంగూరి గోపాల్, రామారావు, శ్రీనివాస్, అటవీశాఖ సిబ్బంది కృష్ణమూర్తి, బీట్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు మనోధైర్యాన్ని దెబ్బతీయలేవు

### మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్

**ప్రజాపక్షం/ జన్నారం :** అక్రమ కేసులు తమ మనోధైర్యాన్ని దెబ్బతీయలేవని చెన్నూర్ మాజీ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షపూరితంగా బనాయించిన కేసులో అరెస్టై ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి విడుదలైన ఆయనకు జన్నారం మండలంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. జైలు నుండి విడుదలైన అనంతరం ఆయన నేరుగా జన్నారం మండల కేంద్రానికి చేరుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమను అక్రమ అరెస్టులతో భయపెట్టలేరని స్పష్టం చేశారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ అణచివేత ధోరణిని ఖండిస్తూ ప్రజల పక్షాన తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన చెన్నూర్ నియోజకవర్గానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్, భరత్, మున్వర్, ఫజల్, వినయ్, విజయ ధర్మ, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, సంతోష్, నర్సా గౌడ్, పురుషోత్తం పాల్గొన్నారు.

## పండగలు జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి

### సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** హోలీ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆకాంక్షించారు.బుధవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎంఎల్ఎ నివాసంలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు, బిజెపి నాయకులు, కార్యకర్తలకు రంగులద్ది ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నవ వసంతాల హరివిల్లు అయిన హోలీ పండుగ అందరిలో ఆనందాన్ని నింపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర్ రావు, సింధం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, చిప్పకుర్తి శ్రీనివాస్, కోండ్ర మనోహర్ గౌడ్, పోలడి హన్మంతు రావు, చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయా, ప్రయాగ్ తివారి, కాట్రగడ్డ లోకేష్, సాంబయ్య, జ్యోతిష్ బాబు, మధు, సాయి, అనిల్ పాల్గొన్నారు.

## విద్యుత్తు రంగంలో క్షేత్రస్థాయి సిబ్బంది సేవలు అమోఘం ట్రాన్స్కో ఏఈ రాజేందర్

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ రంగంలోని క్షేత్రస్థాయి సిబ్బంది సేవలు అమోఘం అని ట్రాన్స్కో ఏఈ రాజేందర్ అన్నారు.బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ సెక్షన్ ఆఫీస్‌లో లైన్‌మెన్ దివస్ (Lineman Diwas) ట్రాన్స్కో ఏఈ రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని అందించేందుకు ప్రాణాలకు తెగించి పనిచేసే లైన్‌మెన్ల కష్టాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. సేవ, సురక్ష, స్వాభిమాన్ (సేవ, భద్రత, ఆత్మగౌరవం) అనే నినాదంతో జరిగాయి.పని చేసే సమయంలో విద్యుత్ షాక్‌ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేఫ్టీ కిట్ల వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (CEA) మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమం నిర్వహించారు.ముత్తారం సెక్షన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందించి వారిని శాలువాలతో సన్మానించారు.

# నారాయణ గుట్ట లక్కీ డ్రా విజేతలు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** భాగపూర్ శివరంలో గల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన లక్కీ డ్రా నిర్వహించడం జరిగిది.గెలిచిన విజేతలు గడ్చందా గ్రామానికి చెందిన పట్టికాడి చిన్న ముత్తన్నకి స్క్యూటీ రావడం జరిగింది,అలాగే యానం అద్విక్ బాగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి స్క్యూటీ రావడం జరిగింది.అలాగే బిలోలి గ్రామానికి చెందిన నరేష్ కి 4కే ఎల్ఈడీ టీవీ ఆండ్రాయిడ్ టీవీ రావడం జరిగింది.మిగతా వారికి గ్రైండర్లు కుక్కర్లు,ఫ్యాన్లు,హెల్మెట్‌లో వాచ్లు,వివిధ రకాల బహుమతులు గెలుచుకోవడం జరిగింది.ఫేస్బుక్ లైఫ్ ద్వారా వీడియో తీసి మరి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఆలయ అర్చకుడు నరసింహ స్వామి,సర్పంచ్ శ్రీవేద ప్రణీత్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి,భూత గంగాధర్ ప్రణీత్ రెడ్డి బాగాపూర్ భాగాపూర్ గ్రామస్థులు మన్మద్ రాజుర గ్రామస్థులు లక్కీ డ్రా పాల్గొన్నారు.లక్కీ డ్రా కార్యక్రమం సహకరించిన వారికి ఆ లక్ష్మీనారాయణ ఆశీస్సులు ఉండాలని ఆలయ అర్చకుడు నరసింహస్వామి వేద ఆశీర్వాచనం చేశారు.

# ఇంటి వద్దకే భద్రాద్రి రాములోరి తలంబ్రాలు

**ప్రజాపక్షం/నిర్మల్ :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ తలంబ్రాలను నేరుగా భక్తుల ఇంటి వద్దకే చేరవేసేందుకు ఆర్టీసీ వినూత్న చర్యలు చేపట్టింది.భాద్రాద్రి వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కే.పండరి తెలిపారు.దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన బుధవారం విడుదల చేశారు.భక్తులు ఈ నెల 31వ తేదీ లోపు బస్టాండ్‌లోని ప్రత్యేక కౌంటర్‌లో 151 రూపాయలు చెల్లించి ముందస్తుగా బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు.ఇలా బుక్ చేసుకున్న వారికి శ్రీ సీతారాముల కల్యాణం అనంతరం లాజిస్టిక్ సేవల ద్వారా తలంబ్రాలను నేరుగా వారి ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని వివరించారు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# లైన్ మెన్ దివస్ విద్యుత్ సిబ్బందికి సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ :** లైన్ మెన్ దివస్ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మల్ టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు.నిర్మల్ టౌన్ 1,టౌన్2,టౌన్ 3,సోన్ సెక్షన్ల పరిధిలో విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్లను,ఇతర సిబ్బందిని అధికారుల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి,వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.నిరంతరం ప్రజలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో లైన్ మెన్లు ప్రాణాలకు తెగించి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు.ఎండ,వాన అని చూడకుండా క్షేత్రస్థాయిలో వారు పడే శ్రమను గుర్తు చేసుకున్నారు.

# ఉగాది నంది పురస్కారాల్లో తండ్రీకూతుళ్ల ప్రభంజనం

## 'ప్రేమతో నాన్న'' చిత్రానికి అవార్డుల పంట..

**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** కుటుంబ విలువలు,భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ,జీవితంలోని కష్టసుఖాల నేపథ్యంలో నిర్మించిన ''ప్రేమతో నాన్న'' లఘు చిత్రం ఉగాది నంది పురస్కారాల్లో సత్తా చాటింది .హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఆదివారం మెగా ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ చిత్రానికి గాను డాక్టర్ సుహాసిని,డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఉత్తమ నటి,నటులుగా నంది పురస్కారాలను అందుకున్నారు.ఈ సందర్భంగా ఈ లఘు చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా కూడా ఎంపిక చేశారు.గతంలో ఈ చిత్ర మొదటి భాగానికి కూడా ఉత్తమ పురస్కారాలు లభించిన నేపథ్యంలో,తాజాగా రెండో భాగానికి కూడా అవార్డులు రావడం విశేషం.ముఖ్యంగా తండ్రి డాక్టర్ వేణుగోపాలకృష్ణ,ఆయన కుమార్తె డాక్టర్ సుహాసిని ఇద్దరూ వైద్య వృత్తిలో ఉంటూనే కళారంగంపై మక్కువతో విశిష్ట సేవలు అందించడం గొప్ప విషయమని నిర్వాహకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో చైర్మన్,ప్రముఖ పారిశ్రామికవేత్త,మాజీ



శాసనసభ్యులు అంబికా కృష్ణతో పాటు మాజీ కేంద్ర మంత్రివర్యులు,సీనియర్ నాయకులు,నిర్మల్ మాజీ శాసన సభ్యులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ చారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వీరితో పాటు టీవీ,సినీ కళాకారులు అల్లం అనిల్,శిరీష రెడ్డి,రుద్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొని విజేతలకు నంది పురస్కారాలను అందజేసి అభినందనలు తెలియజేశారు.వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహిస్తూనే సాంస్కృతిక విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మించి,పురస్కారాలు అందుకోవడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

## 174 మంది గైర్హాజరు :డిఐఇఒ పరుశురామ్

**ప్రజాపక్షం/నిర్మల్ :** జిల్లా లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డిఐఈఓ)పరుశురామ్ ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 4,2026న జరిగిన ఈ పరీక్షల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గణితం(పేపర్ 2ఏ),వృక్షశాస్త్రం(బొటనీ), పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షల కోసం మొత్తం 6,227 మంది విద్యార్థులు కేటాయించబడగా,వారిలో 6,053 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఆయన వివరించారు.వివిధ కారణాల వల్ల 174 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోలేదని,నిబంధనల ప్రకారం పరీక్షలు పారదర్శకంగా జరిగాయని ఆయన స్పష్టం చేశారు.పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు డి.ఐ.ఈ.ఓ పరుశురామ్ పలు పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించారు.లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల,ముధోల్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల,ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆయన తనిఖీ చేశారు.కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి,పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/బోధన్:** వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని బోధన్ మండల ప్రత్యేక అధికారి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగిల్ ఫేజ్ మోటార్ల వద్ద మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఓహెచ్ఎస్ఆర్ లను సులభంగా శుభ్రం చేయడానికి నిచ్చెన సమస్యలు, టాప్ స్లాబ్ సమస్యలను మరమ్మతు చేయడం, విద్య పారిశుద్ధ్యాన్ని నిర్ధారించడం, రెసిడెన్షియల్ పాఠశాలలో దోమ తెరలను ఏర్పాటు చేయడం వంటి దోమల నిరోధక చర్యలు, పాఠశాలలో కొత్తగా మంజూరు చేయబడిన మరుగుదొడ్ల నిర్మాణాన్ని సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని సమీక్షించారు. మన ఇసుక వాహనామ్ యాప్ ద్వారా ఇసుక కొరతను పరిష్కరించడం, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ కింద కార్మిక ఓటింగ్‌ను సమీక్షించారు. వేసవిలో పారిశుధ్యం, పన్ను వసూలు, యూరియా సమస్య ఉంటే పరిష్క



రించాలని, నీటి సరఫరా సమస్యలను పరిష్కరించాలని ప్రత్యేక అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, ఐసిడిఎస్, ఐకెపి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష కిట్‌ల పంపిణీ

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 59 మంది విద్యార్థులకు బుధవారం పూర్వ విద్యార్థులైన 198990 బ్యాచ్ ఆధ్వర్యంలో పరీక్ష కిట్‌లు పం పిణీ చేశారు. సుమారు రూ. 10 వేల విలువైన ఈ కిట్‌ల లో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు తదితర అవసరమైన సామ గ్రి ఉన్నాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్తులు, గ్రామ సర్పంచ్ సిలిండర్ లింగం, అనురాధ, వాణి, హన్మాండ్లు, సాయిరాం, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయ బృందం హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ ట్రైనర్ లంక దాస్ శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ నర్సయ్య తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్ష జరుగుతున్న సందర్భంగా పరీక్షలలో మాస్ కాఫీయింగ్ కు తావు లేకుండా పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు, డిపార్ట్మెంటల్ ధికారులకు సూచించారు. బోధన్ డివిజన్ పరిధిలో 12 పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం 3619 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 3517 మంది విద్యార్థులు హాజరయ్యారని 102 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి కుమార్ తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శుక్రవారం నుండి వారం రోజులపాటు సంబరాలు జరుగనున్నాయని గౌడ సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం రేణుక గుడి దగ్గర పందిరి వేసి సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఉంటుందని, యజ్ఞం, విగ్రహ ప్రతిష్టాపన, అన్నదానం ఉంటుందని సంఘం సభ్యులు తెలిపారు. ఈనెల 10న బోనాలు తీస్తారని, అదేరోజు కళ్యాణోత్సవం జరుగుతుందని, రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటి తెలిపింది.

# కేంద్ర భద్రతా దళాల్లో పోనకల్ సోదరీమణులు



**ప్రజాపక్షం / జన్నారం :** కేంద్ర ప్రభుత్వ భద్రతా దళాల్లో ఉద్యోగాలు సాధించి జన్నారం మండలం పోనకల్ గ్రామానికి చెందిన ఇద్దరు సోదరీమణులు గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. గాంధీనగర్‌కు చెందిన బొమ్మిడి సుజాత, రాజేందర్ దంపతుల కుమార్తెలు శ్రావ్యరాణి, ప్రవళికలు శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరారు. శ్రావ్యరాణి కేంద్ర పారిశ్రామిక భద్రతా దళంలో శిక్షణ ముగించుకుని జమ్మూ కాశ్మీర్‌లో బాధ్యతలు స్వీకరించగా, ప్రవళిక ఐటిబిపిలో శిక్షణ పూర్తి చేసి ఢిల్లీలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగాల్లో చేరిన అనంతరం విశ్రాంతి నిమిత్తం స్వగ్రామానికి వచ్చిన సోదరీమణులకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. దేశ భద్రతా దళాల్లో తమ గ్రామ యువతులు సేవలు అందించడం గర్వంగా ఉందని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హరిత అతిథి గృహం సిబ్బంది వీరేందర్, యువ మహేంద్ర సంఘం అధ్యక్షులు సంద కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, గౌరవాధ్యక్షులు పర్ల శంకర్, పోతు సురేష్ పాల్గొన్నారు.

# మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా వెంకటాచారి



**ప్రజాపక్షం / రెబ్బెన :** కొమరం భీం జిల్లా రెబ్బెన మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా గంగాపూర్ గ్రామ సర్పంచ్ వోల్వోజి వెంకటాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సర్పంచుల సమావేశంలో 24 మంది సర్పంచులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా రాజారాం గ్రామ సర్పంచ్ పూదరి లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులందరూ ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానించారు.అనంతరం నూతన అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. గ్రామాల మధ్య సమన్వయం పెంపొందించి పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు. ఉపాధ్యక్షురాలు పూదరి లక్ష్మి మాట్లాడుతూ సర్పంచుల ఐక్యతతో మండల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిలో రంగుల హోలీ

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** మండల కేంద్రంలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో ప్రకృతి సిద్ధమైన సహజ రంగులతో హోలీని ఘనంగా నిర్వహించారు.మంగళవారం పండితులు సూచించిన చంద్రగ్రహణం ద్వారా పిల్లలు యువకులు హిందూ ధర్మాన్ని పాటించి బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రాజా రంగుంలతో హోలీతో కేరింతలు నృత్యాలు భాజ భజంత్రీలతో ఆడితేలారు.



## ఘనంగా హోలీ

ప్రజాపక్షం/మాక్లూర్‌: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హోలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుని ఆనందంగా గడిపారు. అలాగే గ్రామాల్లోని యువత చిన్నారులు మహిళలు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

నిజామాబాద్‌ : జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో హోలీ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు వీడియో జర్నలిస్టులు, ఎడిటర్లు అందరూ పాల్గొని ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ పండగను జరుపుకున్నారు. కార్యక్రమంలో సుభాష్, నర్సయ్య, రాజ్‌కుమార్, రాజు, జర్నలిస్టులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఐటిఐలో శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/రామగుండం : రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన(4.0)లో భాగంగా షార్ట్ టర్మ్ శిక్షణ కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఈసారపు సురేందర్, శిక్షణాధికారి విద్యాసాగర్‌రెడ్డిలు తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే పి.ఎం.కె.వి.వై. ప్రధాన ఉద్దేశ్యమన్నారు. కంప్యూటర్ న్యూమెరికల్లి కంట్రోల్డ్(సి.ఎన్.సి.) ఆపరేటర్(టర్నింగ్), ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్, 3డి ప్రింటింగ్ ఆపరేటర్ కోర్సులకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 8వ తేదీన నిజ ధృవ పత్రాలతో రామగుండంలోని ఐ.టి.ఐ. కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పదో తరగతి మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, తాజా రెండు పాస్‌ఫోటోలతో 18 ఏళ్లు నిండిన వారు హాజరుకావాలన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి ఆయా కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నట్లు వారు తెలిపారు.

## తాట్లావాయిలో ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలం శ్రీరామ స్పోర్ట్స్ యూత్ తాట్లవాయి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ గత అనేక రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్బుధవారం ముగిసింది.ఇందులో భాగంగా బట్టపెల్లి పోతారం మరియు రంగపేట్ జట్లు ఫైనల్ లో తలపడగా రంగ పేట్ జట్టు గెలుపొంది మొదటి బహుమతి 20 వేల రూపాయలను గెలుచుకుంది. బట్టపెల్లి పోతారం జట్టు 10 వేల రూపాయలను దాత తాట్లవాయి పోలేపు సురేష్ చేతులమీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు నరేష్,తిరుపతి శ్రీకర్, ఉదయ్,శేఖర్,తిరుపతి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల లో భాగంగా బుధవారం రోజున ధర్మకర్తలు శ్రీ చెన్నమనేని విష్ణువర్ధన్,వంశీవర్ధన్ సారథ్యంలో స్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా పండితులు రామకృష్ణమాచార్యులు,కళ్యాణ చార్యులు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వన్ అండ్ ఓన్లీని ఆవిష్కరించిన.. బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్‌డ్ డ్రింకింగ్ వాటర్

### ఇది విలక్షణతతో విజయశక్తిని సంబరం చేస్తోంది

ప్రజాపక్షం/నిజామాబాద్ : ద వన్ అండ్ ఓన్లీ ని ఆవిష్కరించిన బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఇది విలక్షణతతో విజయ శక్తిని సంబరం చేస్తోందని మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్ గుప్తా తెలిపారు. తన కొత్త కాంపైన్‌లో ప్రపంచంలోని ఎన్నో వాటిలో కేవలం ఒకటి మాత్రమే తన లోపం లేని కాంతి ఆత్మవిశ్వాసం స్టైల్‌తో అందరి కంటే ఉన్నత స్థాయిలో తలెత్తుతుందని బ్రాండ్ చూపించిందన్నారు. తన సాంస్కృతిక నాయకత్వం వారసత్వానికి సమానమైనది. తరతరాల కోసం విజయం ఆలోచనను మెరుగుపర్చిన సాంస్కృతిక దిగ్గజం బ్లెండర్స్ ప్రైడ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, తమ కొత్త కాంపైన్ 'ద వన్ అండ్ ఓన్లీ' ని ఆవిష్కరించిందని తెలిపారు. విజయం గురించి ఆకర్షణీయమైన కొత్త కథనం నేటి ప్రపంచంలో విజయం గుర్తులు కనిపించడం ఎక్కువైంది మరియు పోటీయుత రద్దీ పెరిగింది. బ్రాండ శాశ్వతమైన నిజాన్ని పునరుద్ఘాటించిందన్నారు. నిజమైన విజయం విలక్షణతలో ఉంటుంది. ఇది ఆరాధించబడుతుంది తక్కిన ప్రపంచంతో భిన్నంగా ఉంచుతుంది. కొత్తం కాంపైన్ ఈ స్ఫూర్తిని గ్రహించింది, ముగ్గురు నాయకులతో చిత్రీకరించబడింది. అవంతి నాగ్‌రథ్, కిరణ్ దీప్‌చహల్ మహికా శర్మ ప్రతిఒక్కరూ బ్రాండ్ భిన్నమైన రూపాన్ని ప్రదర్శిస్తారు. అవంతి తన నిర్భయమైన ఆత్మవిశ్వాసం వ్యక్తిత్వంతో అందాన్ని ప్రకాశింపజేస్తుంది. అందరూ ఎంతోమంది సమానులతో నిండిన ఆశావహ ప్రపంచంలో కిరణ్ దీప్ తన ఆకర్షణీయమైన ఆత్మవిశ్వాసంతో కూడిన ఉనికితో కోరికను కలిగిస్తుంది మహికా ప్రశాంతమైన ఆరాధన, నిశ్శబ్దమైన సొగసుదనంతో ఆశ్చర్యాన్ని ప్రేరేపిస్తుంది. ద వన్ అండ్ వోన్లీతో అది ఇప్పుడు తన తదుపరి అభివృద్ధి గమనాన్ని వివరిస్తుంది గుర్తింపు కంటే ఎక్కువగా ఆరాధన ప్రభావాన్ని కోరుకునే సాహసవంతులైన సాధకులు కొత్తతరంలో నేరుగా మాట్లాడుతుంది. కొనసాగుతున్న ఐసీసీ టీ20 ప్రపంచ కప్పు ప్రముఖ దినపత్రికల్లో ముందు పేజీలో ప్రకటనలు, ప్రధాన నగరాల్లో ప్రభావితపర్చే అవుట్‌డోర్ సైట్స్ సహా డిజిటల్ సోషల్ ప్లాట్ ఫాంలలో 360 డిగ్రీల సమీకృత కాంపైన్ ప్రారంభించబడిందని బ్రాండ్ సాంస్కృతిక నాయకత్వం విస్తృతంగా కనిపించడం ప్రోత్సహిస్తోందన్నారు. శక్తి వంతం చేస్తోందని మార్కెటింగ్ ఆఫీసర్ దేబాశ్రీ దాస్‌గుప్తా, చీఫ్ పెర్నాడ్ రికార్డ్ ఇండియా ఇలా అన్నారు. 'స్టైల్ ప్రతిష్టతతో విజయశక్తిని బ్లెండర్స్ ప్రైడ్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుంది. 'ద వన్ అండ్ ఓన్లీ' విలక్షణతతో ప్రోత్సహించడిన విజయం కొత్త ఆలోచన నిర్వచనాన్ని అందిస్తోంది. దేశంలో ఆకాంక్ష కలిగిన యువత విజయం సాధించడమే కాకుండా హామీతో దేశంలో ఆకాంక్ష కలిగిన యువత విజయం సాధించడమే కాకుండా హామీతో ప్రత్యేకంగా నిలవాలని లక్ష్యం చేసుకున్న సాంస్కృతిక సందర్భాన్ని ఇది ముందుకు తెస్తుంది. విజయం ఈ కథనంతో బ్లెండర్స్ ప్రైడ్ యువత ప్రతిధ్వనించే ఆకాంక్షలను గ్రహిస్తుంది. ప్రేరేపించే సాంస్కృతిక నాయకునిగా తన స్థానాన్ని మరింత శక్తివంతం చేస్తోంది.

# ఏకలవ్య విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

### పిడిఎస్‌యు డిమాండ్

ప్రజాపక్షం/నిజామాబాద్ : ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థి మృతిపై వివరాలు సేకరించటానికి పీడీఎస్‌యు నాయకులు ఏకలవ్య పాఠశాలకు వెళ్లటం జరిగింది. విద్యార్థులతో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పాఠశాల అధికారులు అడ్డుకున్నారు. విద్యార్థి మృతిపై ఆందోళన వ్యక్తం చేస్తూ అక్కడి విద్యార్థులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్ మాట్లాడుతూ ఏకలవ్య రెసిడెన్సియల్ మోడల్ స్కూల్‌లో 9వ తరగతి విద్యార్థి నిన్న ఉరి వేసుకుని మృతి చెందటం జరిగిందన్నారు. విద్యార్థి మృతిపై విద్యార్థి తల్లిదండ్రులుఅక్కడి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్సియల్ హాస్టళ్లలో విద్యార్థులు ఆత్మహత్యతోనో, అనుమానాస్పదంగానో చనిపోతున్నారన్నారు. కానీ ప్రభుత్వం నుండి నివారణ చర్యలు సమగ్రంగా లేవన్నారు. ఇప్పటి




కైనా అన్ని గురుకుల రెసిడెన్సియల్ విద్యాసంస్థల్లో కౌన్సిలర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల ఆత్మహత్యల ఘటనలు ప్రభుత్వ స్కూళ్లలోనూ జరగడం బాధాకరమన్నారు.ఈ ఘటనలకు శాస్త్రీయ పద్ధతుల్లో నివారణ చర్యలు ఆలోచించాలన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, సమగ్ర విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్నా, నవీన్, జీవన్ పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో విషాదం

### కాలువలోకి దూసుకెల్లిన ఆటో డ్రైవర్ మృతి

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. కిరాయికి వెళ్లి వస్తున్న క్రమంలో ఎలక్ట్రిక్ ఆటో అదుపు తప్పి కాలువలో పడటంతో ఈ ప్రమాదం సంభవించింది. వడ్డేపల్లి గ్రామానికి చెందిన తోకిరి మహేందర్ వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ బుధవారం తన ఎలక్ట్రిక్ ఆటో టిజి16టి1334 పై కిరాయికి వెళ్లారు. పని ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తుండగా, గ్రామ శివారులోని చిరువేణి మల్లేష్ వ్యవసాయ భూమి వద్ద ఉన్న డీ 46కాలువ సమీపంలో ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పింది. వేగంగా వెళ్తున్న ఆటో నేరుగా కాలువలోకి దూసుకెళ్లడంతో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న మహేందర్ భార్య శోభ కన్నీరుమున్నీరవుతూ ఘటన స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని పోలీసులు కాలువలో నుంచి వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎడపల్లి ఎస్సై రమ తెలిపారు. మహేందర్ మృతితో వడ్డేపల్లి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## వివేకవర్ధినిలో ఘనంగా స్పోర్ట్స్ మీట్

ప్రజాపక్షం/రాయికల్ : వివేకవర్ధిని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో క్రీడ పోటీలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు టార్చ్ బేరర్ ను అందజేసి వెలిగించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, తహసిల్దార్ నాగార్జున ,రాయికల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కట్కం రవీందర్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలతో మానసిక ఉల్లాసం దొరుకుతుందని ,ప్రతి ఒక్కరూ చదువుతో పాటు ఆటలలో ముందు ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్, కౌన్సిలర్స్ పుర్రె శ్రీధర్,మచ్చ గంగ లక్ష్మీ, ఎలిగేటి లతిక అనిల్ కుమార్, భూక్య రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మపురి, పద్మశాలి సేవా సంఘం ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, అడ్వకేట్ మచ్చ శేఖర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరం సత్యం,ఉపాధ్యాయులు మోర విజయ్,ఉపేందర్, కుందారపు శ్రీనివాస్,వెంకటేశ్వర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షకు 369 మంది గైర్హాజరు

ప్రజాపక్షం/నిజామాబాద్ : ఇంటర్ పరీక్షలు బుధవారం రెండవ సంవత్సరం మ్యాథ్స్ 2ఎ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 97.8 శాతం విద్యార్థులు హాజరయ్యాని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. మొత్తం 369 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హజరయ్యారని తెలిపారు. 16899 మందికి గాను 16530 హాజరయ్యారని, జనరల్‌లో 14488 మందికి గాను 14185 మంది, ఒకేషనల్‌లో 2411 విద్యార్థులకు గాను 2345 విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పరీక్ష కేంద్రాలకు గాను 54 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించమని తెలిపారు. జిల్లా ఇంటర్ విద్య కన్వీనర్ 8 పరీక్ష కేంద్రాలు, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు 12, హైపవర్ కమిటీ6, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు మొత్తం 28 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించారు. బోర్డు స్క్వాడ్ బృందం కూడా పలు కేంద్రాలను తనిఖీ చేశారని తెలిపారు. బుధవారం పరీక్షా ప్రశ్నపత్రాలను నిక్షిప్తం చేసిన డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నపత్రాల ప్యాకెట్ల పంపిణీ, సమయపాలన పై కూడా ఇంటర్ బోర్డు పర్యవేక్షకులు తనిఖీ చేసి సమీక్షించారని తెలిపారు.

## కన్నీటి విలువ తెలిసే వరకు మా పోరాటం ఆగదు

### బీజేవైయం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్‌రెడ్డి

ప్రజాపక్షం/నిజామాబాద్ : విద్యార్థి కన్నీటి విలువ తెలిసే వరకు మా పోరాటం ఆగదని బీజేవైయం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేసి గురువారం ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌ను కలవనున్నామన్నారు. ఇందల్వాయి మండలంలోని ఏకలవ్య పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ఉరి వేసుకుని మృతి చెందటంపై బీజేవైయం జిల్లా అధ్యక్షులు పానుగంటి సతీష్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థి ఉరి వేసుకుని మృతి చెందటం అత్యంత విషాదకరం ఈ ఘటన జిల్లా ప్రజలను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ దుర్ఘటనకు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల మానసిక ఒత్తిడి కారణమని తోటి విద్యార్థులు వెల్లడించటం చాలా ఆందోళన కలిగించే అంశమని, విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాల్సిన వారు ఒత్తిడి తీసుకురావటంతో ఒక చిన్నారి ప్రాణాలు కోల్పవటం విద్యావ్యవస్థపై పెద్ద ప్రశ్నార్థకమన్నారు. మృతికి కారణమైన ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ చర్యలు తీసుకోకపోతే జిల్లావ్యాప్తంగా బీజేవైయం ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాపక్షం/మోర్తాడ్: రానున్న పదో తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలని బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ తెలంగాణ సంస్థ జిల్లా అధ్యక్షులు శిరిసినమల్ నంబులగిరి సంస్థ ఫౌండర్ షఫీ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిలో భాగంగా పరీక్ష ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాల పాటు చదువుకున్న పాఠశాల విద్య ఫలితం పదో తరగతి పరీక్షల ద్వారా పొందవచ్చని రేపటి ఉన్నత చదువుల కోసం మంచి మార్కులు సంపాదించుకోవడం కీలకమని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మిసిమి రవీందర్, కోశాధికారి హరీష్ మోర్తాడ్ మండల అధ్యక్షుడు నగేష్, శేఖర్, కస్తూర్బా ప్రత్యేక అధికారిని స్వప్నతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ వెలుగుల వెనుక ఉన్న అసలు హీరోలు లైన్‌మెన్లు

ప్రజాపక్షం/ఎడపల్లి: దేశ పురోగతిలో విద్యుత్ రంగానికి వెన్నుముకగా నిలిచే లైన్‌మెన్లు, గ్రౌండ్ మెయింటెనెన్స్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని విద్యుత్ శాఖ బోధన్ డివిజన్ ఇంజనీర్ ముక్తార్ కొనియాడారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో, లైన్‌మెన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో పనిచేస్తున్న లైన్‌మెన్లను, ఇతర విద్యుత్ సిబ్బందిని డీఈఈ ముక్తార్, ఏడీఈ ప్రభాకర్, ఎఈ కిషోర్ రెడ్డిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. లైన్‌మెన్ల సేవలను కొనియాడారు. ప్రతి ఇంటికి వెలుగులు పంచడంలో ఈ క్షేత్ర స్థాయి సిబ్బంది అంకిత భావమే పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ అహ్మద్ పాషా, లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు, ఆన్‌మెండ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

